క్లుప్తంగా

విశ్రాంత ఉద్యోగులకు సత్కారం



విశ్రాంత ఉద్యోగులను సత్కరిస్తున్న గ్రామస్తులు

మెళియాపుట్టి: దేశ సేవలో పెద్దపద్మాపురం గ్రామానికి చెందిన యువత ఉండటం హర్షణీయమని విశ్రాంత జిల్లా జడ్జి ఎన్ని ఢిల్లేశ్వరరావు అన్నారు. నేవీ, ఆర్మీతోపాటుగా పలు బలగాలలో పని చేసి పదవీ విరమణ పొందిన వారికి సోమవారం పెద్దపద్మాపురం పీపుల్ డెవలప్‌మెంట్ ఫోరం తరఫున గ్రామంలో సత్కరించారు. విజయనగరం నుంచి వచ్చిన ఎస్ఐ శ్రీనివాసరావు, సన్మాన గ్రహీతలు తూలుగు శంకరరావు, మద్ది కృష్ణారావు పాల్గొన్నారు.

రూ.47వేలు ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న కళింగ మిత్ర బృందం

పొందూరు: మండలంలోని బొడ్డేపల్లి గ్రామానికి చెందిన గురుగుబెల్లి లాస్య గత ఆరు నెలల నుంచి బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కొంత మంది దాతలు సోమవారం రూ. 47 వేలు ఆర్థికసాయం చేశారు. తాడివలస పూర్వ విద్యార్థుల వాట్సాప్ గ్రూపు సభ్యులు రూ.36 వేలు, కళింగ మిత్ర బృందం సభ్యులు రూ.11 వేలు బాలిక తండ్రి వాసుదేవరావుకు అందజేశారు. బాలికను దాతలు ఆదుకోవాలని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కోరుతున్నారు.

మాజీ సైనికులకు సన్మానం



మాజీ సైనికులతో యువకులు

ఆమదాలవలస: మున్సిపాలిటీ పరిధి కుద్దిరాంలో సంక్రాంతి సందర్భంగా గ్రామంలోని మాజీ సైనికులు, సైనికులు, అధికారులకు ఆ గ్రామస్తులంతా సోమవారం కలిసి ఆత్మీయ సత్కారం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఉండే యువతకు, ప్రజలకు దేశభక్తి పెంపొందించేలా ఈ కార్యక్రమం నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ



సారవకోట: దుస్తులు పంపిణీ చేస్తున్న బాలకృష్ణ, తదితరులు

సారవకోట: మండలంలోని పెద్దలంబలో ఆ గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు, సిరిబాల కన్‌స్ట్రక్షన్స్ యజమాని కొండాల బాలకృష్ణ కుటుంబ సభ్యులు ఆది, సోమవారాల్లో దుస్తులు పంపిణీ చేశారు. పెద్దలంబ, మూగుపురం, నారాయణపురం గ్రామాల్లోని 220 కుటుంబాలకు చెందినవారికి దుస్తులు అందజేశారు. సర్పంచ్ ఇసై షణ్ముఖరావు, పార్టీ నాయకుడు కొండాల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఆలయ వార్షికోత్సవం



ఉజ్జయిని మహాకాళి విగ్రహం

సారవకోట: మండల కేంద్రంలోని ఉజ్జయిని మహాకాళి ఆలయ 21 వార్షికోత్సవాన్ని సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రత్యేక, విశేష పూజలు, కుంకుమార్చనలు చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో అరటి గెలలు వేలాడదీసి మొక్కులు తీర్చుకున్నారు.

నేడు హాలాహలేశ్వరుడి యాత్ర

నరసన్నపేట: మండల పరిధిలోని రెడ్డికిపేట–అంప్లాం గ్రామాల మధ్య బసివలస రోడ్డుకు ఆనుకుని ఉన్న శివాలయం వద్ద హాలాహలేశ్వరుని యాత్ర మంగళవారం నిర్వహించనున్నారు. ఏటా ముక్కనుమ రోజున ఈ యాత్ర నిర్వహిస్తారు. 16వ శతాబ్దంలో ఉర్లాం గ్రామానికి చెందిన కొంక్యాన జగ్గునాయుడు ఈ శివాలయంలో విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అప్పటి నుంచి ఈ శివాలయం వద్ద ముక్కనుమ రోజున యాత్ర నిర్వహిస్తున్నారు. భక్తులందరికీ ఉచితంగా ప్రసాదం కల్పిస్తున్నట్లు గొట్టిపల్లి, దూకులపాడు సర్పంచ్‌లు రవీంద్రనాథ్‌రెడ్డి, అసిరినాయుడు తెలిపారు. కంబకాయ కూడలిలోని స్వయంబేశ్వరి స్వామి ఆలయం 73 వార్షికోత్సవం సందర్భంగా ముక్కనుమ రోజున యాత్ర నిర్వహించనున్నారు.



ఆమదాలవలస: కుటుంబ సభ్యులతో కలిసి క్యారమ్స్ ఆడుతున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



సారవకోట: అవలింగిలో టగ్ ఆఫ్ వార్ ఆడుతున్న మహిళలు



ఎల్.ఎన్.పేట: కృష్ణాపురంలో చిన్నారుల సందడి

సరదాల సంక్రాంతి



పాతపట్నం: షిర్డీ సాయిబాబా మందిరంలో సహస్ర దీపారాధన

ఆమదాలవలస, నరసన్నపేట, పాతపట్నం నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాల్లోనూ సంక్రాంతి సంబరాలు ఆదివారం ఉత్సాహంగా కొనసాగాయి. తెలుగుదనం ఉట్టిపడేలా పిల్లలు, పెద్దలు సంప్రదాయ వస్త్రధారణలో మెరిశారు. బంధువులు, స్నేహితులతో గ్రామాలు కళకళలాడాయి. వాకిళ్లలో వేసిన రంగవల్లులు, ఆకాశంలో ఎగురవేసిన పతంగులు, హరిదాసు కీర్తనలు, డూడూ బసవన్న విన్యాసాలతో పల్లెలు, పట్టణాలు, నగరాల్లో పండగ శోభ నెలకొంది. సంబరాల్లో భాగంగా పలుచోట్ల చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. సోమవారం కనుమ పండగ నిర్వహించారు. పలు ఆలయాల్లో పూజలు చేపట్టారు. – సాక్షి నెట్‌వర్క్



జలుమూరు: శ్రీముఖలింగం స్వామివారి దర్శనానికి క్యూలో ఉన్న భక్తులు



నరసన్నపేట: ప్రతిభ చూపిన విద్యార్థులను సత్కరిస్తున్న కళింగ కోమట్ల సంఘం ప్రతినిధులు



సారవకోట: మండల కేంద్రంలో నెయ్యి గుర్రం ప్రదర్శన ఇస్తున్న గిరిజనులు



ఆమదాలవలస రూరల్: మర్రికొత్తవలసలో చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు సోమరాజు తేజేశ్వరరావు



పాతపట్నం: నీలమణిదుర్గ అమ్మవారి ఆలయానికి ముర్రాటలతో వస్తున్న భక్తులు

భక్తితోనే ముక్తి



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

- ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

జలుమూరు: భక్తితోనే ముక్తి, మానసిక ప్రశాంత కలుగుతుందని, ప్రతి ఒక్కరిలో భక్తిభావం ఉండాలని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. ఆదివారం కరవంజలో కాశీవిశ్వేశ్వర ఆలయ మూడో వార్షికోత్సవం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడు రోజులపాటు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. నిర్వాహకులను అభినందించారు.

బలపదర్శనలు..

వార్షికోత్సవాలు సందర్భంగా ఆదివారం వెయిట్ లిఫ్టింగ్, తీత సంగిడి తదితర బల ప్రదర్శనలు నిర్వహించారు. వెయిట్ లిఫ్టింగ్ పురుషుల విభాగంలో ఆవల గోవింద్, ద్వితీయ స్థానంలో గేదెల సత్యనారాయణ, మహిళల విభాగంలో బొడ్డేపల్లి రాజ్యలక్ష్మి ప్రథమ స్థానాల్లో నిలిచారు. సర్పంచ్ జుత్తు నేతాజి, నిర్వాహక కమిటీ పెద్దలు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.



వెయిట్ లిఫ్టింగ్‌లో ఆవల గోవింద్

అంబేడ్కర్ యూత్ కార్యవర్గం ఏర్పాటు

పోలాకి: మండలకేంద్రం పోలాకిలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ యువజన సంఘం (యూత్) నూతన కార్యవర్గం ఏర్పాటైంది. అధ్యక్షుడిగా పల్లి గోపాలరావు, ఉపాధ్యక్షుడిగా కొంచాడ రాము, కార్యదర్శిగా తోలాపి శివకుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గానికి పలువురు అభినందనలు తెలిపారు.

ఏడుగురు జూదరుల అరెస్ట్

- రూ.28,840 నగదు స్వాధీనం

పాతపట్నం: స్థానిక పంచాయతీ పరిధిలో సోమవారం సాయంత్రం రెండు జూద శిబిరాలపై స్థానిక పోలీసులు దాడులు చేశారు. ఏడుగురుని అరెస్ట్ చేసి, రూ.28,840 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ఎస్.కామేశ్వరరావు తెలిపారు.

పాతపట్నం ఉప్పరవీధి దిగువ తోటలో నలుగురి వద్ద రూ.10 వేల నగదు, అచ్చుతాపురం గ్రామంలో ముగ్గురి వద్ద రూ.18,840 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ చెప్పారు.

ఆత్మీయ కలయిక



దూసిపేట పాఠశాలలో కలిసిన గురువులు, పూర్వ విద్యార్థులు

ఆమదాలవలస రూరల్: మండలంలో దూసిపేట గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002–03లో చదువుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో సోమవారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. సంక్రాంతి సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులు, వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా పాఠశాల వద్దకు చేరుకున్నారు. ఆ నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం చదువులు నేర్పిన గురువులకు ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. పాఠశాల అభివృద్ధి కోసం తమవంతు కృషి చేస్తామని పూర్వ విద్యార్థులు చెప్పారు.

భక్తిశ్రద్ధలతో గోపూజ



జలుమూరు: శ్రీముఖలింగం ప్రధాన ఆలయంలో గోపూజ నిర్వహిస్తున్న అధికారులు, అర్చకులు



పాతపట్నం: గోవులకు పూజిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



నరసన్నపేట: వీరన్నాయుడు కాలనీలో గోపూజ నిర్వహిస్తున్న చింతు రామారావు, తదితరులు

పాతపట్నం: రైతులు ఎంతో ఆనందంగా నిర్వహించుకున్న కనుమ రోజు గోపూజను ఎమ్మెల్యే రెడ్డి శాంతి నిర్వహించారు. సోమవారం ఎమ్మెల్యే స్వగృహం వద్ద గోశాలలో ఉన్న గోవులకు తన కుమారుడు రెడ్డి శ్రావణ్‌తో కలిసి ప్రత్యేక పూజలు చేపట్టారు. కనుమ రోజు రైతులు పాడి, దుక్కి పశువులకు పూజలు నిర్వహించారు.

నరసన్నపేట: వీరన్నాయుడు కాలనీలో సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన గోపూజలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు నేతింటి సింహాచలం పాల్గొన్నారు. అలాగే కొటారపల్లిలో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో గోపూజ నిర్వహించారు. సర్పంచ్ రమేష్, ఎంపీటీసీ పాపినాయుడు, వీహెచ్‌పీ ప్రతినిధి టంకాల సూరప్పడు తదితరులు పాల్గొన్నారు. చిక్కాలవలసలో మాజీ సర్పంచ్ మొయ్యి లక్ష్మునాయుడు ఆధ్వర్యంలో గోపూజ నిర్వహించారు.

జలుమూరు: గోసంరక్షణ చేయడం ద్వారా 60 వేల మంది దేవతలను ప్రసన్నం చేసుకోవడమేనని శ్రీముఖలింగం ఆలయం అర్చకులు అన్నారు. కనుమ పురస్కరించుకుని శ్రీముఖలింగం ప్రధాన దేవాలయం పరిధిలోని రాధాగోవిందస్వామి, భీమేశ్వర, సోమేశ్వర ఆలయాల్లో గోపూజ నిర్వహించారు. ఈఓ ప్రభకరరావు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



నరసన్నపేట: సింగుపురం సీనియర్ కబడ్డీ జట్టుకు బహుమతి అందజేస్తున్న ఎంపీపీ, తదితరులు



మెళియాపుట్టి: బహుమతులు ప్రదానం చేస్తున్న సర్పంచ్ ప్రసాదరావు

నరసన్నపేట: మండలంలోని గోపాలపెంటలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో సింగుపురం జట్టు విజేతగా నిలిచింది. గదిలి చక్రధరరావు జ్ఞాపకార్థం ఈ నెల 13 నుంచి ఈ పోటీలు నిర్వహించారు. 41 జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. ఫైనల్ ఆదివారం రాత్రి సింగుపురం (బి) జట్టుపై సింగుపురం సీనియర్ (ఎ) జట్టు విజయం సాధించింది. ఉదయపురం జట్టు మూడో స్థానంలో నిలిచింది. విజేతలకు ఎంపీపీ ఆరంగి మురళి నగదు బహుమతి అందించారు. ఎంపీటీసీ గదిలి మల్లేశ్వరరావు, హస్తకళల కార్పొరేషన్ డైరెక్టర్ బొబ్బాది ఈశ్వరరావు, ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్ యండ మధు, వైఎస్సార్‌సీపీ నాయకుడు తోట భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేత హీరాపురం

మెళియాపుట్టి: మండలంలోని పరశురాంపురం గ్రామ పంచాయతీ పరిధిలో గల హీరాపురం వద్ద గత కొన్ని రోజులుగా యువకులు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. సంక్రాంతికి ఫైనల్ ఆడారు. సోమవారం తోవూరు హీరాపురం జట్ల మధ్య తుదిపోరు జరిగింది. తోవూరుపై హీరాపురం జట్టు విజయసాధించింది. మొదటి బహుమతి రూ.10 వేలు, రెండో బహుమతి ఐదు వేలు అందించారు. పరశురాంపురం సర్పంచ్ తెంబూరు ప్రసాదరావు, పాపారావు, బర్రు మాధవరావు, యువకులు పాల్గొన్నారు.

క్రికెట్ విజేత అంబన్నగూడ..

కొత్తూరు: మండలంలోని దిమిలి గ్రామంలో సంక్రాంతి సందర్భంగా రాగల ఖగేశ్వరరావు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఈ నెల 8 తేదీ నుంచి నిర్వహించారు. సోమవారం టోర్నమెంట్ ముగిసింది. విజేతగా అంబన్నగూడ జట్టు నిలవడంతో రూ.10 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన ఒడిశా రాష్ట్రం కాశీనగర్‌కు చెందిన జట్టుకు రూ.5 వేలు, జ్ఞాపికలను రాగాల మోహనరావు, పారిసిల్లి మురళి అందజేశారు. వీరితోపాటు పలువురు ఆర్థికసాయం అందజేశారు. ఈ పోటీల్లో 32 జట్లు తలపడినట్లు నిర్వాహకులు తెలిపారు. దారపు నాగరాజు, మాజీ సర్పంచ్ దారపు కృష్ణారావు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేత హిరమండలం

పాతపట్నం: మండలంలోని లాబర గ్రామంలో ధర్మాన శ్రీను బాబు మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో హిరమండలం జట్టు విజేతగా నిలిచింది. సోమవారం టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. రన్నర్‌గా పింద్రువాడ జట్టు నిలిచింది.

విన్నర్‌కు రూ.30 వేలు, రన్నర్‌కు రూ.15వేల నగదుతో పాటు షీల్డ్‌లను ఎంపీపీ దొర సావిత్రమ్మ, పాతపట్నం, విజయనగరం ఎస్ఐలు ఎస్.కామేశ్వరరావు, ఎం.శ్రీనువాసరావు అందజేశారు. పాతపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.చక్రపతి, సర్పంచ్ గార కాంతారావు, ఉపాధ్యాయులు టి.రమేష్, పి.రాము, బాబూరావు, సురేష్, తవిటయ్య, షణ్ముఖరావు, సింహాచలం, శ్రీను, లక్ష్మణ్, సరస్వతి, యువకులు తదితరులు పాల్గొన్నారు.



కొత్తూరు: విజేతలకు నగదు, జ్ఞాపికలను అందజేస్తున్న గ్రామ పెద్దలు



పాతపట్నం: విజేతలకు ట్రోఫీని అందజేస్తున్న ఎంపీపీ సావిత్రమ్మ

జన జాతర



నరసన్నపేట: సంతపేట మండపంపై ఉన్న విగ్రహాలను పూజిస్తున్న భక్తులు



జలుమూరు: పద్మనాభ కొండపై జాతరకు తరలివచ్చిన భక్తులు



ఆమదాలవలస రూరల్: వల్లభనారాయణస్వామి జాతరలో పాల్గొన్న ప్రజలు

జలుమూరు: కనుమ పురస్కరించుకుని శ్రీముఖలింగం–కరకవలస గ్రామాల మధ్య ఉన్న పద్మనాభ కొండపై సోమవాం మధ్యాహ్నం నుంచి సాయింత్రం వరకు జాతర నిర్వహించారు. శ్రీముఖలింగేశ్వరునికి క్షేత్రపాలకుడుగా మహా విష్ణువు వ్యవహరించేవాడని చరిత్ర చెబుతుంది. పెద్ద ఎత్తున జనాలు వచ్చారు. కరకవలసకు చెందిన యువత సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

ఆమదాలవలస రూరల్: మండలంలోని తొగరాం గ్రామంలో కనుమ రోజు నిర్వహించే వల్లభనారాయణస్వామి జాతర సందడిగా జరిగింది. ఏటా సంక్రాంతి సందర్భంగా గ్రామంలో గల వల్లభనారాయణస్వామి ఆలయం వద్ద జాతర నిర్వహించడం అనవాయితీగా వస్తుంది.

పార్వేట ఉత్సవం

నరసన్నపేట: స్థానిక వేంకటేశ్వర స్వామికి ఏటా నిర్వహించే పార్వేట ఉత్సవం సోమవారం సాయంత్రం సంతపేటలో ఘనంగా నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను తిరువీధి నిర్వహించి సంతపేటలోని మండపంపై భక్తుల దర్శనార్థం ఉంచారు. ఆలయ ప్రాంగణంలో యాత్ర జరిగింది. పారశెల్లి, చెన్నాపురం గ్రామాల్లోనూ యాత్రలు చేపట్టారు.